## పరిచయం

# నిజమైన యేసు ఎవరు?

1960 మరియు 70 సంవత్సరాల్లో "సత్యము చెప్పుటకు" మంచి ఆసక్తికరమైన టెలివిజన్ గేమ్ షో ప్రత్యక్ష ప్రసారంగా సాగింది. వేడుక నిర్వహనా సభ్యుల ముందు ముగ్గురు ప్రత్యర్థులు హాజరైనారు, ఏదో అసాధారణమైన దానిని చేసినవాడు తానేనని ప్రతి ఒక్కడు చెప్పుకొన్నాడు. అనేక నిమిషాలు ప్రశ్నించిన అనంతరం, ఎవరైతే సత్యాన్ని చెబుతున్నారు అని సభ్యులు గ్రహిస్తారో అతనికి ఓటు వేస్తారు. యిక ఆఖరి క్షణాలు వచ్చాయి. సమయం ఆసన్నమైంది, ఆహ్వానితుడు (విందు పెట్టేవాడు) గేరీమూరి గారు "మీలో నిజమైన వారెవరో ... దయచేసి నిలబడతారా?" అని అంటాడు. అప్పుడు సత్యాన్ని చెప్పే అసలైన వ్యక్తి బయట పడ్డాడు, మోసగాడు ఎవరో తేలిపోయింది.

యేసు ఎవరో అన్న విషయంపైన అనేక వివరణలు, అనేక విశ్లేషణ, అభిప్రాయాలు మీరు విన్న తరువాత కూడ మీలో "నిజమైన యేసు ఎవరో *దయచేసి* నిలబడతారా?" అని అంటారు. మానవ చరిత్రలో యేసు వివాదాస్పదంగా ఒక ప్రాముఖ్యమైన వ్యక్తి. ఇప్పటికిని గొప్ప గొప్ప పండితులు, మత భక్తులు మరియు వినోద ప్రపంచానికి ఆకర్షించే వ్యక్తిగా నిలుస్తున్నాడు; అయినప్పటికి అదంతా ఆయన నిజానికి ఎవరు? అని మనం అర్థం చేసుకోడానికి సహాయకరంగా ఉండదు సుమా.

ఒక గుంపు (ఎంతో మంది వ్యక్తులు, గొప్ప గొప్ప పండితులు అనగా "జీజస్ సెమినార్" లాంటి సమూఖంలాంటిది; ... పేజీ చూడు) ఆయనను కథలు చెప్పుకుంటూ తిరిగే యూదుడైన ఒక దేశదిమ్మరి అని వర్ణిస్తూ, ఆయన యితరులను ఎన్నడూ ఎప్పుడూ ఏదైనా అని బాధపెట్టేవాడు కాదనుకున్నారు.[1] యిక మరి కొందరైతే ఆయన్ను మంత్రగాడని, తంత్రాలు వేసి రోగాలు నయం చేసేవాడని, సమాజ సంస్కరణ కర్తని, లేదా రాజకీయ విప్లవకారుడని ఆపాదించారు. *The Passion of the Christ* అనే 2004 మెల్ గిబ్‌సన్ గారి ఫిల్మ్ ఏలాంటి ఆధారాలు లేకుండ ఒక హతసాక్షిగా యేసును అభివర్ణిస్తుంది. ఇటీవల కాలంలో Dan Brown గారి *The Da Vinci Code* మరియు Michael Baigent గారి *The Jesus Papers* అనే చిత్రాల్లో క్రైస్తవులు క్రొత్త నిబంధనలో ఏ క్రీస్తును గూర్చి చెబుతున్నారో ఆ యేసు కానేకాదు అన్న విషయాన్ని ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి సందర్భాలు ఆయనలోవున్న దైవత్వాన్ని కప్పివేసి ఆయన అసలేమైయున్నాడో అన్న విషయాన్ని మరుగుపరుస్తున్నాయి.

ఇదే అదునుగా చూచుకొని యేసంటే గిట్టనివారు అసలు ఆయనంటే ఎవరో అన్న సత్యాన్ని మరీమరీ తారుమారు చేస్తున్నారు. ఎంతోమంది మతాసక్తి పరులు వారివారి మనోభావాలను బట్టి యేసును గూర్చి మాట్లాడతారు "యేసు నా హృదయాన్నెంతో ఆదరణతో నింపుచున్నాడు"; "ఆయనే నా శాంతి ప్రధాత" అని అంటారు. ఆయనేదో వారి హావభావాలకు ఆధారభూతుడని మాత్రమే కాదు, ఆయన మానవ చరిత్రలో చోటుచేసుకొని ఈ లోకంలో మనగడ సాగించిన చారిత్రాత్మక వ్యక్తి అన్న సత్యాన్ని మాత్రం వారు విస్మరించలేరు, మరువలేరు కూడ. యేసును

గురించిన అనేక సత్యాలను వాస్తవాలను నేర్చుకోవడంలో ఆశ్చర్యచకితులౌతున్నారు – కొన్ని సార్లు అభ్యంతరపడుతున్నారు కూడ.

ఇలాంటి అలజడి కొత్తదేమి కాదు. Helmut Thielicke అనే వేదాంత పండితుడు యిలా వ్రాశాడు, "ఆయా తరాల అభిరుచులకనుగుణంగా యేసు యొక్క శరీరాన్ని అమానుషంగా చ్ఛేదనం (నరికివేశారని) చేశారు."[2] ఏల్ చరిత్రకారుడు Jaroslav Pelikan ఈ సందర్భంలో తాను గమనించిన విషయాన్ని యిలా వ్యక్తం చేస్తున్నాడు "ఏ తరం వారైనా యేసును గూర్చి వారి ఫందాలో వివరించారంటే అది ఆ తరం యొక్క ప్రతిభను చాటడానికి ఆధారమవుతుంది."[3] యింకో విధంగా చెప్పాలంటే, యేసు ఎవరో అన్న అనేక అభిప్రాయాలు, యేసుకంటే కూడ మన గురించే ఎక్కువగా తెలుపుతుంది. మన మనసులకు ఆయన ఎలాంటి వానిగా ఉండాలని మనం ఆయన్ను గురించి ఊహించుకుంటామో అదే ప్రాముఖ్యమవుతుంది గాని ఆయనను గురించిన అసలైన వాస్తవాలు ముఖ్యం కానట్టుంటున్నాయి. అందువలన "యేసును" గురించి ఎవరైతే మాట్లాడతారో వారి మాటల్లో ఒకరి మధ్య ఒకరికి ఎంతో తీవ్రమైన తేడాలున్నాయి.

ఇక్కడ మన ప్రాముఖ్యమైన పనేమంటే మనం యేసును గురించి నిజంగా ఏమి తెలుసుకోగల్గుతున్నామో అని మాత్రమే. ఆధునిక ప్రపంచం యేసును గురించి ఏ కట్టు కథలు చెబుతుందో లేదా మన భావోద్వేగాలు ఏమి చేబుతున్నాయో అని కాదు గాని, మొదటి శతాబ్దంలో రోమా పరిపాలనా దినాల్లో నిజంగా నివసించి, మరణించిన చారిత్రాత్మక యేసుపైనే మనం నమ్మికయుంచాలన్న ఆవశ్యకత ఎంతో ఉన్నది.

---

సూచనలు

[1]వారేమంటారంటే సువార్తలు యేసు మాటలంటూ నమోదు చేసినవాటిలో ఆయన 18% (శాతం) మాత్రమే మాట్లాడి నాడని. ఆయన మాట్లాడిన ప్రతి మాటను వారు వారిలో వారి తర్చనభర్జన చేసుకుంటూ చిట్టచివరకు ఆ మాటలపట్ల వారిలో వారు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు అని అంటున్నారు. [2]Helmut Thielicke, *How Modern Should Theology Be?* trans. H. George Anderson (Philadelphia: Fortress Press, 1969), 18. [3]Jeroslav Pelikan, *Jesus Through the Centuries: His Place in the History of Culture* (New Haven, Conn.: Yale University Press, 1985), 3.